

5న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్


శ్రీకాకుళం కలెక్టరేట్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 5న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం 3.0 (పీటీఎం) నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి తరఫున తల్లిదండ్రులు ఇద్దరూ హాజరుకావాలని, పిల్లల భవిష్యత్తుపై ఉపాధ్యాయులతో ముఖాముఖి చర్చించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం కూడా అక్కడే చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక్కొక్క స్కూల్‌కు వెళతారని తెలిపారు.



కుందువానిపేట తీరంలో ఎగసిపడుతున్న అలలు

చినుకు.. వణుకు

- దిత్వా తుఫాన్‌తో జిల్లాలో చిరుజల్లులు
- తడిసిన వరి ఓదెలు
- పంటను కాపాడుకునేందుకు రైతుల పాట్లు



వాడాడలో వరి కుప్పపై టార్పాలిన్ కప్పిన దృశ్యం



వరి నూర్పు చేస్తూ..



శ్రీకాకుళం మండలం కనుగులవానిపేటలో తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు



గార మండలం మదనాపురంలో తడిసిన వరి ఓదెలు

శ్రీకాకుళం, డిసెంబరు1(ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి నుంచి చిరు జల్లులు కురుస్తుండంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం ఉదయం కురిసిన వర్షానికి వరి కుప్పలు తడిసిముద్దయ్యాయి. శ్రీకాకుళం, గార, పోలాకి, నరసన్నపేట, ఇచ్ఛాపురం, హిరమండలం, కొత్తూరు, పాతపట్నం, ఆమదాలవలస, సరుబుజ్జిలి, పలాస ప్రాంతాల్లో వరి ఓదెలు నానిపోయాయి. శ్రీకాకుళం రూరల్ మండలం కిల్లిపాలెం, కునుకుపేట, ఇప్పిలి, కనుగులవానిపేటలో వరి పంట నేలకొరిగింది. వర్షానికి తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెడుతున్నారు. ధాన్యం కుప్పలు, రాసులపై టార్పాలిన్లు కప్పారు. తుఫాన్ కారణంగా సముద్రంలో అలలు ఎగసిపడుతున్నాయి. మత్స్యకారులు పడవలను ఒడ్డుకు చేర్చి లంగరు వేశారు. తుఫాన్ ప్రభావం ఇంకా రెండు రోజులు ఉంటుందని తెలియడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు అన్నివేళలా (మిగతా 6వ పేజీలో..)

తాళ్లవలసలో డయేరియా కేసులపై
సీఎం చంద్రబాబు ఆరా

- వృద్ధుడి మృతికి కిడ్నీ సమస్యతోపాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణమని తెలిపిన వైద్యఆరోగ్యశాఖ



టెక్కలి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిరుపతిరావు

శ్రీకాకుళం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసుల నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీశారు. ఈ మేరకు గ్రామంలోని పరిస్థితిని సీఎంకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. తాళ్లవలసలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురికాగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరారని సీఎంకు వివరించారు. బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స పొందుతూ కోలుకుంటున్నారని, ముగ్గురు డిశ్చార్జి అయ్యారని తెలియజేశారు. అయితే చిన్నారావు(70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని తెలిపారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు. ఆయ మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారని. మల్టీఆర్గాన్ డిస్ ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించాని తెలిపారు. గ్రామంలో ఉన్న ఒక బావి ద్వారా ఐదు పబ్లిక్ కొళాయిలకు నీరు సరఫరా అవుతోందన్నారు. ఈ నీటిని ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా పరీక్షించగా ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షితమేనని తేలిందని స్పష్టం చేశారు. అయినా ముందుజాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరా నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ట్యాంకర్ల (మిగతా 8వ పేజీలో..)

పింఛన్లతో
పేదల కళ్లల్లో ఆనందం

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ 6లో

హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్థులను
ప్రేమగా చూడాలి

- జిల్లా ప్రధాన న్యాయాధికారి మౌలానా 6లో



జల కాలుష్యంతో మృతి చెందిన చేపలు (ఫైల్)

ఊపిరాడట్లే!



పైడిభీమవరంలోని ఓ పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ

- జిల్లాలో తగ్గుతున్న గాలి నాణ్యత
- చుట్టుముడుతున్న విష వాయువులు
- ప్రమాదకర స్థాయిలో ఏక్యూఐ
- కానరాని చర్యలు

శ్రీకాకుళం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి)

జిల్లాలో గాలి నాణ్యత తగ్గుతోంది. పరిశ్రమలు, వాహనాల కారణంగా విష వాయువులు చుట్టుముడుతున్నాయి. ఏక్యూఐ ప్రమాదకరస్థాయిలో ఉండడంతో ప్రజలు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు. వాహనాల పొగ, పారిశ్రామిక వ్యర్థాలు, ధూళి మేఘాల కారణంగా ప్రాణవాయువు పీల్చుకునేందుకు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రణస్థలం, పలాసలో గాలి నాణ్యత చాలా తక్కువగా ఉంది. శ్రీకాకుళం, టెక్కలి, నరసన్నపేటలో కొంచెం పర్వాలేదు. ఒక్క ఇచ్ఛాపురంలోనే ఏక్యూఐ స్థాయి సంతృప్తికరంగా ఉంది. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో కాలుష్య పరిస్థితులపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

- జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో వాహన కాలుష్యం విపరీతంగా పెరిగింది. దీనికి పొగమంచు తోడైంది. డేఅండ్‌నైట్ కూడలి, రామలక్ష్మణ జంక్షన్ వంటి ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో కాలుష్యం కారణంగా శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా మారుతోంది. నిర్మాణ పనులతో గాలిలో ధూళి కణాలు(పీఎం 2.5, పీఎం 10) ప్రమాదకర స్థాయికి చేరుతున్నాయి. నాగావళి నదిలో కలుస్తున్న మురుగునీరు మరో ప్రధాన సమస్య.
- పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీని జీడి పరిశ్రమల పొగ కమ్మేస్తోంది. వందలాది జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి వెలువడే నల్లటి పొగ, కాల్చిన జీడి పిక్కల వాసన స్థానికులకు నరకాన్ని చూపిస్తున్నాయి. ఆధునిక చిమ్నీలు, ఫిల్టర్లు వాడకపోవడంతో గాలి నాణ్యత దారుణంగా పడిపోయింది. శ్వాసకోశ వ్యాధులతో ఆసుపత్రుల చుట్టూ తిరిగే వారి సంఖ్య ఇక్కడ ఎక్కువ.
- రణస్థలంలో ఏక్యూఐ స్థాయి(గాలి నాణ్యత) ప్రమాదకరంగా ఉంది. జిల్లాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడ ఇక్కడ ఉంది. ఫార్మా కంపెనీల నుంచి వెలువడే రసాయన వ్యర్థాలు, వాయువులతో గాలి కాలుష్యం ఏర్పడుతుంది. కెమికల్ వాసన ఇక్కడ నిత్యకృత్యం. సముద్రంలోకి వదులుతున్న రసాయన వ్యర్థాలతో మత్స్య సంపద దెబ్బతింటోందని మత్స్యకారులు గగ్గోలు పెడుతున్నారు.
- టెక్కలి పరిసర ప్రాంతాల్లో గ్రానైట్ క్వారీలు, క్రషర్లు (స్టోన్ క్రషర్స్) వాయుకాలుష్యానికి కారణమవుతున్నాయి. రాతిని పగల గొట్టినప్పుడు వచ్చే సన్నని ధూళి పొరలు పంట పొలాలపై పడి దిగుబడిని దెబ్బతీస్తున్నాయి. ఇక్కడి గాలిలో దుమ్ము కణాలు(డస్ట్ పర్టికల్స్) సాధారణ స్థాయి కంటే చాలా ఎక్కువగా ఉంటున్నాయి.
- పాతపట్నంలో జల కాలుష్యం ఎక్కువగా ఉంది. ఒడిశా నుంచి వచ్చే మహేంద్ర తనయ నదిలో అక్కడి పట్టణాల మురుగు, ఆసుపత్రిల వ్యర్థాలు కలుస్తున్నాయి. ఆ నది పాతపట్నం వచ్చేసరికి కలుషితమవుతోంది. దీనివల్ల నదీ తీర గ్రామాల్లో చర్మ వ్యాధులు, ఉదర సంబంధిత రోగాలు ప్రబలుతున్నాయి.
- నరసన్నపేట గుండా జాతీయ రహదారి (ఎన్‌హెచ్-16) ఉండడంతో వాహనాల నుంచి వెలువడే పొగతో వాయుకాలుష్యం ఏర్పడుతోంది. దీనికి తోడు రైసు మిల్లులు (మిగతా 6వ పేజీలో..)



కుందువానిపేట వద్ద సముద్రపు ఒడ్డున పేరుకుపోయిన వ్యర్థాలు



శ్రీకాకుళం వద్ద నాగావళి నదిలో కలుస్తున్న మురుగునీరు

విశాఖ తరువాత మన జిల్లానే

- ప్రమాదపుటంచున ప్రజారోగ్యం
- పారిశ్రామికవాడల్లో ప్రమాదకరం

రణస్థలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రలో కాలుష్యం పెరుగుతున్న జిల్లాల్లో విశాఖ తరువాత శ్రీకాకుళం ఉండడం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం 2017-18తో పోలిస్తే జిల్లాలో 14.5 శాతం కాలుష్యం పెరిగినట్టు స్పష్టమవుతోంది. జల కాలుష్యంతో పాటు వాయు కాలుష్యం అధికంగా ఉంది. ముఖ్యంగా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని పైడిభీమవరం పారిశ్రామికవాడ, పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో జీడి పరిశ్రమలు, టెక్కలిలో గ్రానైట్ పరిశ్రమతో కాలుష్యం పెరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

పారిశ్రామికవాడ చుట్టూ..

పైడిభీమవరంలో 450 ఎకరాల్లో ఉన్న భారీ పారిశ్రామికవాడ (మిగతా 6వ పేజీలో..)

జిల్లాలో గాలి నాణ్యత (ఏక్యూఐ)సగటు అంచనా..

ప్రాంతం	ఏక్యూఐ స్థాయి	పరిస్థితి(స్టేటస్)	ప్రధాన కాలుష్య కారకం
శ్రీకాకుళం	110-160	మోడరేట్ (మితం)	వాహనాలు, నిర్మాణ ధూళి
రణస్థలం	150-200	పూర్	పరిశ్రమలు, రసాయనాలు
పలాస	140-190	పూర్	జీడి బట్టీల పొగ
టెక్కలి	120-150	మోడరేట్ (మితం)	క్రషర్ల దుమ్ము
నరసన్నపేట	100-130	మోడరేట్ (మితం)	హైవే ట్రాఫిక్, రైస్ మిల్లులు
ఇచ్ఛాపురం	90-120	సంతృప్తికరం	వాహన కాలుష్యం

(ఏక్యూఐ: 0-50 గుడ్, 51-100 సంతృప్తి, 101-200 మోడరేట్/పూర్, 201-300 డేంజర్)

- జిల్లా సముద్ర జలాల్లోకి ప్రవేశిస్తున్న విదేశీ మత్స్యకారులు
- తీరానికి చేరుకునే వరకూ గుర్తించలేకపోతున్నవైనం
- బయట పడుతున్న భద్రత డొల్లతనం
- మెరైన్ పోలీసుల గస్తీ అంతంతమాత్రమే

తీరంపై నిఘా ఏదీ?



- రెండు రోజుల కిందట ఎచ్చెర్ల మండలం మూసవానిపేట తీరానికి 13 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులు చేరుకున్నారు. కొద్దిరోజుల కిందట చేపలవేటకు బయలుదేరిన వీరు సముద్రంలో తుఫాను నేపథ్యంలో దారి తప్పారు. చివరకు ఒడిశా మీదుగా మూసవానిపేట తీరానికి చేరుకున్నారు. బోటును లంగరు వేశారు. బెంగాలీ భాషలో మాట్లాడు తుండడంతో స్థానిక మత్స్యకారులు ఎచ్చెర్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి 13 మంది మత్స్యకారులను కళింగపట్నం మెరైన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



- 2008 నవంబరు 19న 17 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులు బోటులో ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం తీరానికి వచ్చారు. దారి తప్పి రావడంతో అప్పట్లో ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదుచేసి అరెస్టుచేశారు. అనంతరం కోర్టు తీర్పుతో పోలీసుల సంరక్షణలో ఉన్న వీరు కనిపించకుండా పోయారు. అప్పట్లో అదొక సంచలనం. వారు కనిపించకపోయే సరికి జిల్లా పోలీస్ శాఖకు ఒక మాయని మచ్చగా నిలిచింది.



రణస్థలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని సముద్ర తీరంపై నిఘా కొరవడింది. దేశాలను దాటి మన జలాల్లోకి విదేశీ మత్స్యకారులు చేరుకుంటున్నా నిఘా వ్యవ స్థ గుర్తించలేకపోతుంది. స్థానిక మత్స్యకారులు సమాచారం ఇచ్చే వరకు కూడా విదేశీ మత్స్యకారులు వచ్చిన విషయం తెలియడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అదే జిల్లా మత్స్యకారులు సరిహద్దు జలాలను దాటి బంగ్లాదేశ్, పాకిస్తాన్, చైనా వంటి దేశాల వైపు వెళ్తే వారు సముద్ర జలాల్లో ఉంటుండ గానే అక్కడి కోస్టుగార్డులు, రాష్ట్రాల మెరైన్ సిబ్బంది అదుపులోకి తీసుకుంటున్నారు. కానీ, మన దగ్గర మాత్రం విదేశీ మత్స్యకారులు తీరానికి వచ్చిన వరకు కూడా గుర్తించలేకపోతుండడం ఆందోళన కలిగిస్తోంది.

ఇదీ పరిస్థితి..

జిల్లాలో రణస్థలం మండలం దోనిపేట నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు వరకూ 193 కిలో మీటర్ల సుదూర సముద్ర తీర ప్రాంతం ఉంది. మొత్తం 11 తీర మండలాలు ఉన్నాయి. రణస్థలం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం రూరల్, గార, పోలాకి, సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు, మందస, సోంపేట, కవిటి, ఇచ్ఛాపురం మండలాల్లో 120 వరకూ మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. తీర ప్రాంత పరిరక్షణ మెరైన్ పోలీసుల బాధ్యత. కానీ, జిల్లాలో కేవలం భావనపాడు, కళింగపట్నం, బారువలో మాత్రమే మెరైన్ పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. సిబ్బంది అరకొరగానే ఉన్నారు. తీరంలో గస్తీకి ఆధునిక పరికరాలు లేవు. దీంతో క్రైమ్, ఇతరత్రా పోలీస్ సిబ్బందే అత్యవసర సమయాల్లో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో మరికొన్ని చోట్ల మెరైన్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు (మిగతా 6వ పేజీలో..)

బంగ్లా మత్స్యకారులకు రిమాండ్

- నరసన్నపేట సబ్‌జైలుకు తరలింపు

శ్రీకాకుళం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): భారత సముద్ర జలాల్లోకి అక్రమంగా చొరబడిన బంగ్లాదేశ్ మత్స్యకారులకు 15 రోజుల రిమాండ్‌ను న్యాయాధికారి విధించారు. ఎచ్చెర్ల మండలం బడివానిపేట పంచాయతీ మూసవానిపేట సముద్ర తీరంలోకి ప్రవేశించిన బంగ్లాదేశ్‌కు చెందిన 13 మంది మత్స్యకారులను ఆదివారం కళింగపట్నం మెరైన్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. వీరిపై ఇండియన్ మారిటైమ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. సోమవారం నరసన్నపేట జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా ఈ నెల 15 వరకు రిమాండ్‌ను న్యాయాధికారి విధించారు. ఈమేరకు వారిని నరసన్నపేట సబ్ జైలుకు తరలించారు.

అభివృద్ధి కావాలంటే
ఒకే ప్రభుత్వం కొనసాగాలి

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కొల్లిపాడులో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే ఒకే ప్రభుత్వాన్ని ప్రజలు రెండుమూడుసార్లు అధికారంలోకి తీసుకురావాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం కొల్లిపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడంతో పాటు పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వ హయాంలో 2014-19 మధ్య రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో స్వర్ణయుగం నడిచిందన్నారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని 25ఏళ్ల వెనక్కినెట్టిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే రాష్ట్రం అభివృద్ధి బాట పడుతుందన్నారు. దీనికోసం సీఎం చంద్రబాబు నేతృత్వంలో అందరం కష్టపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో రూ.4వేల కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. వచ్చేపడాది జనవరి 1 నుంచి అర్హులైన వారికి కొత్త పింఛన్లు (మిగతా 8వ పేజీలో..)

మరో అయ్యప్ప భక్తుడి మృతి

- శోకసంద్రంలో వీరరామచంద్రపురం

8లో

థర్మల్ వస్తే గిరిజనులకు
సహకరిస్తా

- ఎమ్మెల్యే రవికుమార్
- వెన్నెలవలసలో ఉద్రిక్తత

7లో

అర్జీల పరిష్కారానికి
చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

7లో

పింఛన్లతో పేదల కళ్లల్లో ఆనందం

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



పింఛన్లను పంపిణీ చేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే శంకర్

అరసవల్లి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఇంటి వద్దకే వెళ్లి ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, దీంతో వారి కళ్లల్లో ఆనందంచూసి సంతోషం కలుగుతోందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే గొండు శంకర్, అసిస్టెంట్ కలెక్టర్ డి.పృథ్వీ రాజ్‌కుమార్‌తో కలిసి నగరంలోని గొంటివీధిలో పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీచేశారు. వార్డులో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు పాండ్రంకి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం..



పింఛన్ పునరుద్ధరించాలని ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కి విన్నవించుకుంటున్న దివ్యాంగుడు తేజేశ్వరరావు

రణస్థలం/లావేరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వృద్ధులకు, దివ్యాంగులు, వితంతువులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. సోమవారం తెప్పలవలస, గుమ్మడాం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, ముప్పిడి సురేష్, ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

● జి.సిగడాం: దివ్యాండనైన తన పింఛన్ పునరుద్ధరించాలని చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన గడి తేజేశ్వరరావు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు వేడు కున్నారు. సోమవారం చెట్టుపొదిలాంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ..



వెన్నెలవలస గిరిజన గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

సరుబుజ్జిలి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): థర్మల్ పవర్‌ప్లాంట్ వ్యతిరేక పోరాట గిరిజన గ్రామాల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే, పీయూసీ రాష్ట్రచైర్మన్ కూన రవికుమార్ పంపిణీ చేశారు. వెన్నెలవలస గ్రామంలో సీతంపేట ఐటీడీఏ ద్వారా మంజూరైన నీటి ఇంజన్లను మహిళా రైతులకు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, ఎంపీడీవో పావని తదితరులు ్రపాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం..



నరసన్నపేట: గోపాలపెంటలో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. సోమవారం మండలంలోని గోపాలపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పాగోటి ఉమామహేశ్వరి, పొందర, కురాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు, శిమ్మ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం..



పాతపట్నంరూరల్: పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం/రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. సోమవారం మండలంలోని రొంపివలస, రొమదలల్లో ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను అందించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పింఛన్లు విషయంలో ప్రజలను మోసం చేసిందని, ఒకటో తేదీన పింఛన్లు పెంచి అందించిన ఘనత కూటమికే దక్కిందన్నారు.

ఊపిరాడట్లే!

(ఐదో పేజీ తరువాయి)

ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. వీటి నుంచి వచ్చే ఊక ధూళి (హస్క్ డస్ట్) స్థానికులకు ఇబ్బందిగా మారుతోంది.

● ఆమదాలవలసలో చక్కెర కర్మాగారం మూతపడినా ఇక్కడ పారిశుధ్య లోపం, ప్లాస్టిక్ వ్యర్థాల కాల్చివేత ప్రధాన సమస్యగా ఉంది. మునిసిపాలిటీలో డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ సరిగా లేక పోవడంతో సాయంత్రం వేళల్లో విష వాయువు కమ్మేస్తోంది.

● ఇచ్ఛాపురంలో బాహుదా నది కాలుష్యం కావడంతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతం కారణంగా భారీ వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి సమస్య ఎక్కువగా ఉంటుంది. కొన్ని చోట్ల తాగు నీటిలో ఫ్లోరైడ్, ఇతర లవణాలు శాతాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఇక్కడ గాలి నాణ్యత సంతృప్తి స్థాయిలో ఉంది.

పరిష్కారం..

● పలాసలోని జీడి పరిశ్రమలు తప్పనిసరిగా స్క్రబ్బర్స్, ఎత్తయిన చిమ్నీలను వాడేలా కాలుష్య నియంత్రణ మండలి కఠిన చర్యలు తీసుకోవాలి.

● రణస్థలం, పైడిభీమవరం పారిశ్రామికవాడల్లో ప్రతి పరిశ్రమ ఆవరణలో 33 శాతం పచ్చదనం పెంచేలా గ్రీన్ బెల్ట్ ఆదేశాలు ఇవ్వాలి.

● టెక్కలి ప్రాంతంలో గ్రానైట్ క్రషర్ల నుంచి దుమ్ము బయటకు రాకుండా వాటిచుట్టూ రేకులు(షీట్స్) ఏర్పాటు చేయాలి. వాటర్ స్ప్రింకర్లు నిరంతరం పనిచేయాలి.

● పాతపట్నం వద్ద మహేంద్ర తనయ నదిలోకి వచ్చే మురుగు నీటిని శుద్ధి చేయడానికి 'సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) తక్షణమే ఏర్పాటు చేయాలి.

● శ్రీకాకుళం, నరసన్నపేట వంటి చోట్ల రద్దీ సమయాల్లో కాలుష్యాన్ని తగ్గించడానికి ట్రాఫిక్ మళ్లింపులు, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహం అవసరం.

సాయంత్రమైతే ఊపిరి ఆడదు..

మా ఇల్లు పలాసలోని జీడి పరిశ్రమల దగ్గరలో ఉంది. సాయంత్రం అయితే చాలు నల్లటి పొగ, ఘాటైన వాసన వస్తుంది. పిల్లలకు తరచూ దగ్గు, ఆయాసం వస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.

-కె.ఉమామహేశ్వరి, గృహిణి, పలాస

దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నాం..

టెక్కలిలోని గ్రానైట్ క్వారీల నుంచి వస్తున్న ధూళి మా పంటల మీద పడి తెల్లటి పొరగా పేరుకుపోతుంది. మేం అన్నం తింటున్నామా, దుమ్ము తింటున్నామా అర్థం కావడం లేదు. అధికారులు క్వారీ యజమానులకే కొమ్ము కాస్తున్నారు.

-రామ్మోహన్‌రావు, రైతు, టెక్కలి

నదిలో దిగాలంటే భయమేస్తోంది..

ఒకప్పుడు మహేంద్ర తనయ నీరు కలుషితం లేకుండా ఉండేది. ఇప్పుడు ఒడిశా మురుగు అంతా ఇందులోనే కలుస్తోంది. స్నానం చేస్తే ఒళ్లు దురదలు వస్తున్నాయి. నదిలోకి దిగాలంటే భయమేస్తోంది.

-సుందరరావు, పాతపట్నం

విశాఖ తరువాత మన జిల్లానే

(ఐదో పేజీ తరువాయి)

కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోంది. ఇక్కడ 275 ఎకరాల్లో రసాయనిక జోన్ ఉంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 13 రసాయన పరిశ్రమలు కొనసాగుతున్నాయి. పారిశ్రామిక వాడ నుంచి వెలువడే రసాయన వ్యర్థాలతో సమీపంలోని కందివలస గెడ్డ పూర్తిగా కలుషితమైంది. ఆ నీరు సాగుకు, పశువులు తాగేందుకు పనికిరాదు. భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయి. పరిసర గ్రామాల ప్రజలు అనేక రుగ్మతల బారిన పడుతున్నారు.

కాలం చెల్లిన వాహనాలతో..

జిల్లా మీదుగా సుదీర్ఘ జాతీయ రహదారి ఉంది. పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకూ 197 కిలోమీటర్ల పాటు విస్తరించి ఉంది. ఆపై అంతర్ రాష్ట్ర, జిల్లా రహదారులు ఉన్నాయి. దీంతో వాహనాల వినియోగం గణనీయంగా పెరిగింది. జిల్లాలో 20 లక్షల వరకూ వాహనాలు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. అందులో ఐదు లక్షలకుపైగా కాలం చెల్లినవే. దీంతో వాటి నుంచి వెలువడే పొగతో వాయుకాలుష్యం పెరుగుతోంది.

మొక్కలు నాటడమే ఉత్తమం..

జిల్లాలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, ఆమదాలవలస మునిసిపాలిటీలు ఉన్నాయి. ఆపై పెద్ద పెద్ద పట్టణాలు ఉన్నాయి. ఆయా చోట్ల విరివిగా చెట్లు నాటితే చాలా మంచిది. అలాగే వాహనాల వినియోగాన్ని తగ్గించాలి. ప్రజారవాణాకు సంబంధించి గ్రీన్ ఎనర్జీ వెహికల్స్‌ను మాత్రమే వినియోగించడం ఉత్తమం. కాలం చెల్లిన వాహనాలను నిర్వీర్యం చేయాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి. నీటిని పొదుపుగా వాడడం ద్వారా జల కాలుష్యాన్ని తగ్గించవచ్చు.

అందరి బాధ్యత..

కాలుష్యం నియంత్రణ అనేది అందరి బాధ్యత. ప్రతిఒక్కరూ, ప్రతి సంస్థ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించాలి. మా శాఖపరంగా ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నాం. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటున్నాం.

-బి.కరుణశ్రీ, ఈఈ, కాలుష్య నియంత్రణ శాఖ, శ్రీకాకుళం

హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్థులను ప్రేమగా చూడాలి

● జిల్లా ప్రధాన న్యాయాధికారి మౌలానా



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి మౌలానా

శ్రీకాకుళం లీగల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సమాజంలో హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్థులను ప్రేమగా చూడాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు న్యాయ అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో హెచ్‌ఐవీని ఒక సామాజిక కళంకంగా భావించేవారని, కాని ప్రస్తుతం ఈ వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు అనేక మందులు వచ్చాయన్నారు. వీటిని సకాలంలో వాడితే జీవితకాలం పెరుగుతుందన్నారు. అనంతరం అరబిందో ఫార్మా కంపెనీ, లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎం హెచ్‌వో డాక్టర్ అనిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు, న్యాయవాది గేదల వాసుదేవరావు, అరబిందో కంపెనీ ప్రతినిధులు, హర్షవెల్లి లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై భయం వద్దు: కలెక్టర్

శ్రీకాకుళం కలెక్టరేట్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): హెచ్‌ఐవీపై ఎటువంటి భయం వద్దని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని సోమ వారం కలెక్టర్ బంగ్లాలో దీర్ఘకాలిక వ్యా ధులతో బాధపడుతున్న 60 మంది పిల్ల లతో కలిసి అల్పాహార విందు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు హెచ్‌ఐవీ బాధితులను ఆదరించి, అక్కున చేర్చుకోవాలని, వారి పట్ల వివక్ష చూపవద్దని కోరారు. ప్రభుత్వం ఉచి తంగా అందిస్తున్న ఏఆర్టీ మందులు వైరల్ లోడ్‌ను తగ్గించి, వ్యాధి వ్యాప్తిని గణనీయంగా తగ్గిస్తాయన్నారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందించారు. డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ర్యాలీ డీఎం హెచ్‌వో డా.కె.అనిత ఆధ్వర్యంలో సాగింది. జంక్షన్ వద్ద మానవ హారం నిర్వహించి, హెచ్‌ఐవీపై అపోహలు, వివక్షత నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. రంగోలి, క్విజ్ పోటీల విజేతలకు బహుమ తులను అందజేశారు. జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఎ.హరిబాబు, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీ రాజ్‌కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, దివ్యాంగుల శాఖ ఏడీ బి.శైలజ, డీసీహెచ్ఎస్ డా.కల్యాణ్‌బాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తీరంపై నిఘా ఏదీ?

(ఐదో పేజీ తరువాయి)

చేయాల్సి ఉన్నా అవి ప్రతిపాదనలతోనే ఉండిపోయాయి. ఒక్కోమెరైన్ పోలీస్‌స్టేషన్‌కు ఒక సీఐ, ఇద్దరు ఎస్‌ఐలు, ముగ్గురు ఏఎస్‌ఐలతో పాటు ఇతర సిబ్బంది 40 మంది వరకూ ఉండాలి. కానీ ఏ స్టేషన్‌లో కూడా పది మంది సిబ్బంది కూడా లేరు. కొద్ది రోజుల కిందట తీర ప్రాంతంలో పర్యటించిన మెరైన్ డీఐజీ జిల్లా లో మెరైన్ పోలీస్‌స్టేషన్ల సంఖ్య పెంచుతామని ప్రకటించారు. కానీ, ఏళ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చలేదు. దీంతో తీర ప్రాంత భద్రతలో డొల్లతనం బయటపడుతోంది.

అరకొర వసతులు..

తీరంలో గస్తీ కోసం ఎటువంటి పరికరాలు, యంత్రాలు లేవు. వాస్తవానికి తీరంలోని మూడు కిలోమీటర్ల వరకూ మెరైన్ పోలీసులే గస్తీ కా యాలి. కానీ, వారు తీరానికే పరిమితమైపోతున్నారు. ఆధునిక బైనాక్యులర్లు లేవు. తీరంలో వెళ్లేందుకు, పర్య వేక్షించేందుకు బోట్లు సైతం లేవు. సముద్రంలో మత్స్యకా రులు చిక్కుకున్నప్పుడు, సముద్ర స్నానాలకు దిగి ప్రజలు గల్లంతైనప్పుడు మెరైన్ పోలీసులు మత్స్యకారులపైనే ఆధారపడుతున్నారు. కొన్నేళ్ల కిందట ప్రభుత్వం రూ.5 కోట్లతో అత్యాధునిక బోట్లు మంజూరు చేసింది. కానీ నిర్వహణ సరిగ్గా లేక ఆ బోట్లు మూలకు చేరాయి. ప్రస్తుతం భావనపాడు మెరైన్ పోలీస్‌స్టేషన్ వద్ద నిరుపయోగంగా పడి ఉన్నాయి.

భద్రతకు పెద్దపీట..

జిల్లాలో తీర ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాం. సాధారణ, మెరైన్ పోలీసులతో కలిపి మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్నాం. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారమందించాలని సూచిస్తున్నాం. తీర ప్రాంతాల్లో రెడ్ అలెర్ట్ ప్రకటించాం. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది.

-ప్రసాద్, మెరైన్ సీఐ, కళింగపట్నం

పేదలకు రూ.25 లక్షల వైద్యబీమా

● మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వచ్చే జనవరి నుంచి పేదల వైద్యం కోసం రూ.25 లక్షల వరకు వైద్యబీమా సహాయం అందించనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో 35 మందికి రూ.26,86,327లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంఆర్ఎఫ్ ఫండ్ ఎందరో నిరుపేదల జీవితాలతో కొత్తవెలుగులు నింపిందని తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లు పేదలకు వైద్యాన్ని దూరం చేసిందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ. 2.10 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించామని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల కామేశ్వరరావు, కళింగ కోమటి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, టీడీపీ మండలాధ్యక్షుడు బోయిన రమేష్, ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరి, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, పినకాన అంజయ్‌కుమార్ పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

అన్నదాతలో ద్విత్వా గుబులు

తుఫాన్ అలజడి రైతుల గుండెల్లో గుబులు రేపుతోంది. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న చిరు జల్లులతో పంటలను కాపాడుకునేందుకు రైతులు పాట్లు పడుతున్నారు. కళ్లాల్లో వరి కుప్పలపై టార్పాలిన్లు వేస్తున్నారు. నూర్చిన ధాన్యం తడవకుండా రేకులషెడ్‌లలో భద్రపరచుకుంటున్నారు. ఈ ఏడాది పండిన పంటను కాపాడుకోనేందుకు రైతులు పడుతున్న అవస్థలు చెప్పలేనివి.

-ఆంధ్రజ్యోతి బృందం

● పొలాల్లో తడిసిపోతున్న వరి కంకులు

● ధాన్యాన్ని భద్రపరుస్తున్న రైతులు



హరిపురం వద్ద వరిచేను, ధాన్యంపై కప్పిన టార్పాలిన్



మందస: ఉమాగిరిలో బస్తాల్లోకి ధాన్యం ఎత్తుతున్న రైతులు



నరసన్నపేట: కంబకాయి వద్ద రోడ్డుపై ఉన్న ధాన్యం రాశులను కప్పిన దృశ్యం



నందిగాం: పెద్దతామరాపల్లి సర్వీసు రహదారిలో తడిచిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు



జి.సిగడాం: వర్షానికి తడవకుండా కుప్పలపై టార్పాలిన్ వేస్తున్న రైతు



జలుమూరు: కోనసింహాద్రిపేట వద్ద తడుస్తున్న వరిచేను పనలు



జలుమూరు: కల్లంలో టార్పాలిన్లు కప్పి ధాన్యాన్ని భద్రపరచుకున్న రైతులు



జి.సిగడాం: వరి కుప్పలపై టార్పాలిన్‌లు వేసిన దృశ్యం



పలాస రూరల్: కాంట్రగడ వద్ద పంటపొలాల్లోనే కోసిన వరి కంకులు

రైతు సేవా కేంద్రాల్లో మద్దతు ధర: ఎన్ఈఆర్


ఎచ్చెర్ల: కొంగరాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

ఎచ్చెర్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర ఇస్తున్నట్టు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. కొంగరాం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం ఇచ్చిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమవుతుందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ బి.రజని, ఎంపీడీవో ఎస్.హరిహరరావు, తహసీల్దార్ బి.గోపాల్, వ్యవసాయాధికారి వి.రాజేశ్వరరావు, టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, కూటమి నేతలు గోపిన కృష్ణప్రసాద్, నక్క లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చినకొంగరాంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే ఈశ్వరరావు పంపిణీ చేశారు.

ఎస్.మత్స్యలేశం రోడ్డు అభివృద్ధికి చర్యలు: శంకర్

గార, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): శ్రీకూర్మం పంచాయతీ మత్స్యలేశం గ్రామం వరకు ఉన్న రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నా రు. సోమవారం శ్రీకూర్మం లో పింఛన్లు పంపిణీ అనంతరం స్థానిక పెద్దల తో కలిసి మత్స్యలేశ్వరం రోడ్డును పరిశీలించారు. రోడ్డు పాడవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందంటూ స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ద్విచక్ర వాహనం పై వెళ్లి రోడ్డును పరిశీలించారు. అవసరమైన అంచనాలను రూపొందిం చాలని అధికారులను ఆదేశించారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు


శ్రీకాకుళం రూరల్: బావాజీపేటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ త్వరలో ఇళ్ల పట్టాలు అందజేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సోమ వారం శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు పంచాయతీ బావాజీపేటలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో గతంలో నకిలీ ధ్రువపత్రాలను మంజూరు చేశారని స్థానికులు తెలుపగా సమగ్ర విచారణ చేసి వాస్తవాలను తెలుసుకుని అర్హులకు ఇళ్ల పట్టాలు అందజేసేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో తాగునీరు, సాగునీరు, కాలువల నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి: ఎస్పీ


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అర్జీదారులు సంతృప్తి చెందేలా ఫిర్యాదులను పరిష్కరించాలని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార వేదికను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 61 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదుల్లో కుటుంబ సమస్యలు, మోసపూరిత, ఆస్తి తగాదాలు, సివిల్ వినతులను స్వీకరించారు.

సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారించాలి

శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం హోంగార్డులు, పోలీసు అధికారులు, సిబ్బందికి జెమ్స్ ఆసుపత్రిలో వైద్యులతో వైద్య పరీక్షలు చేయించారు. జనరల్ చెకప్‌తో పాటు సుగర్, బీపీ, హృదయ సంబంధిత సమస్యలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు చేపట్టారు. ఈ వైద్య పరీక్షలు రోజు వారి కొంతమంది చొప్పున జిల్లా వ్యాప్తంగా ఉన్న సిబ్బందికి అందరికీ నిర్వహించనున్నామన్నారు. సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ఆరోగ్యం పరిరక్షణ కోసం ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించండి

అరసవల్లి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కలిగించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని డీఎంహెచ్‌వో డా.కె. అనిత అన్నారు. కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ) ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వందాన శిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ, ప్రతినిధులు అప్పలరాజు, మోహనరావు, చిన్నాల రాము పాల్గొన్నారు.

ఆటో బోల్తా: డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

శ్రీకాకుళం రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆటో బోల్తా పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటనపై కేసు నమోదైనట్లు రూరల్ ఎస్ఐ కె.రాము తెలిపారు. ఆ వివరాలిలా ఉన్నాయి.. రూరల్ పరిధిలోని అరసవల్లి అసిరితల్లి ఆలయం వద్ద ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. కృష్ణాపార్కుకు చెందిన ఆటో డ్రైవర్ కూర్మాన రాము శ్రీకూర్మం నుంచి శ్రీకాకుళం వస్తున్న క్రమంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ తల ఎడమ భాగాన, ఎడమ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల 108 వాహనంలో రిమ్స్‌కి తరలించారు. క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

స్కూటీపై వస్తూ గుండెపోటుతో వ్యక్తి మృతి

శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బొందిలీపురం రహదారిలో ఓ వ్యక్తి గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. టెక్కలి మండలం మెట్టపేటకి చెందిన తమ్మినేని తవుడు (58) అల్లుడు సింగూరు వాసుదేవరావుతో కలిసి స్కూటీపై సోమవారం నగరంలోని సానావీధిలో ఉన్న కార్డియాలజిస్ట్ వద్దకు వస్తున్నారు. అయితే బొందిలీపురం వచ్చే సరికి ఛాతి నొప్పి తీవ్ర కావడంతో వెనుక ఉన్న తవుడు ఒక్కసారి కిందకి వాలిపోయాడు. వెంటనే అల్లుడు 108కి సమాచారం ఇచ్చి రిమ్స్‌కు తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలి పారు. ఈ మేరకు వాసుదేవరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ ఎస్ఐ లక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

కనీస వేతనాలు చెల్లించకుంటే చర్యలు

అరసవల్లి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రైవేటు వ్యాపార సంస్థలు తప్పనిసరిగా కార్మిక చట్టాలను పాటిస్తూ కనీస వేతనాలు అమలు చేయాలని ఉప కార్మిక కమిషనర్ కె.దినేష్‌కుమార్ అన్నారు. జిల్లాలో కనీస వేతనాలు అమలు చేయని సంస్థలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఆన్‌లైన్‌లో ఎంపికైన దుకాణాలు, సంస్థల్లో ఇటీవల తనిఖీలు చేపట్టి 13 మంది కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని గుర్తించామన్నారు. చట్టప్రకారం కార్మికులకు ఇవ్వాల్సిన మొత్తం రూ.1,87,378 లను ఆయా సంస్థల నుంచి వసూలు చేశామన్నారు. సోమవారం ఈ మొత్తాన్ని సంబంధిత కార్మికులకు డ్రాఫ్టలను అందజేశామన్నారు. కార్మికులకు సంబంధిత యాజమాన్యాల ద్వారా నియామక పత్రాలను జారీ చేయించామన్నారు.


కార్మికులకు డ్రాఫ్టలను అందజేస్తున్న ఉప కమిషనర్ దినేష్‌కుమార్

థర్మల్ వస్తే గిరిజనులకు సహకరిస్తా

● ఎమ్మెల్యే కూన రవికుమార్

● వెన్నెలవలసలో ఉద్రిక్తత

నరుబుజ్జిలి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బూర్జ, సరుబుజ్జిలి మండలాల సరిహద్దు ప్రాంతంలో జెన్కో ఆధ్వర్యంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ మంజూరు చేస్తే ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని రాష్ట్ర పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం థర్మల్ పవర్‌ప్లాంట్ వ్యతిరేక పోరాట గిరిజన గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెన్నెలవలసలో గ్రామస్థులు పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మాకు అన్యాయం చేయవద్దని ఎమ్మెల్యేని కోరారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. థర్మల్ పవర్‌ప్లాంట్ ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వ విషయమని, ఆమదాలవలస నుంచి సరుబుజ్జిలి, మదనాపురం పరిసర ప్రాంతాల్లో ప్రతిపాదన నిమిత్తం సర్వే చేస్తున్నారన్నారు. అయితే దీనిని కొందరు బ్రోకర్లు ఈ ప్రాంతంలో ఉన్న కేవలం గిరిజన గ్రామాలను వారి ఆర్థిక అవసరాల కోసం ఎంచుకుని మిమ్ములను తప్పుదోవ పట్టిస్తున్నారని, వీటిని నమ్మవద్దన్నారు. ఈ నేపథ్యంలో వెన్నెల వలస గిరిజనులకు మైదాన ప్రాంత టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం జరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. దీంతో ఆమదాలవలస సీఐ పి.సత్యనారాయణ ఆధ్వర్యం లో సిబ్బంది ఇరువర్గాలను సముదాయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల ఎటువంటి ఇబ్బందులు లేకపోయినా కొందరు పబ్బం గడుపుకునేం దుకు ప్రయత్నిస్తున్నారన్నారు. మీరు ఎప్పుడు కోరితే అప్పుడు దీనిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ● ఇదిలా ఉండగా పింఛన్లు పంపిణీకి ఎమ్మెల్యే రవికుమార్ వస్తున్నారన్న


వెన్నెలవలసలో వాగ్వాదానికి దిగిన ఇరువర్గాలు

సమాచారం తెలుసుకున్న థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గిరి జన గ్రామాల్లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ఏర్పా టు చేశారు. ఇది చట్ట విరుద్ధమని వీటిని తొలగించాలని పోలీసులు, రెవెన్యూ అధికారులు కోరగా అందుకు గ్రామస్థులు నిరాకరించారు. ఫ్లెక్సీలు తొలగిస్తే ఒప్పు కొనేది లేదన్నారు.

నకిలీ గిరిజనుల మాటలు నమ్మొద్దు

థర్మల్ పవర్‌ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ పేరుతో నిజమైన గిరిజనులను రెచ్చగొట్టి తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ గిరిజనుల మాటలు నమ్మవద్దని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కొత్స శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ పర్యటిస్తున్న సమయంలో వెన్నెలవలసకి చేరుకున్న గిరిజన సంఘాల నాయకులు దళిత ఆదివాసీ సంఘం జేఏసీ జిల్లా కన్వీనర్ బి.నారాయణరావు తదితరులు మాట్లాడుతూ ఆదివాసీ సంఘ నాయకుడినంటూ గిరిజన గ్రామాల్లో పర్యటిస్తున్న ఓ వ్యక్తి నిజమైన గిరిజనుడు కాద న్నారు. ఎమ్మెల్యే పర్యటన నేపథ్యంలో నియోజక వర్గం లో వెన్నెలవలస, బొడ్లపాడు మశానపుట్టి, జంగాలవలస, అనంతగిరిపేట, అడ్డూరిపేట, సోమిదాలవలస, గోపి దేవిపేట గ్రామాల్లో సోమవారం పోలీసులు భారీ మొహరించి ఎటువంటి ఘటనలు కలుగకుండా చర్యలు చేపట్టారు.


గిరిజన యువకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

పవర్ ప్లాంట్ వద్దు

బూర్జ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగాలపాడు, మశానపుట్టి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఇదిలావుండగా గ్రామంలో ఎలాంటి థర్మల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టవదని ఎమ్మెల్యే వద్ద జంగాల పాడు గిరిజనులు ఆందోళన చేశారు. పింఛను కూడా తీసుకోకుండా వెనుదిరిగారు. కేవలం సర్వే చేపడు తున్నారన్నారు. వైసీపీ నాయకులు మాట నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణం నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డీసీసీటీ ఛైర్మన్ శివ్వాల సూర్యం, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ పిల్ల కన్నంనాయుడు, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో తిరుపతిరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవా లని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 124 వినతులను స్వీకరించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిం చవద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, పలాస ఎయిర్‌పోర్టు ప్రత్యేకాధికారి ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ మైనింగ్‌ను నిలిపివేయాలి: ఎస్.మత్స్యలేశం గ్రామస్థులు

ఇసుక అక్రమ మైనింగ్‌తో మా గ్రామాలు కొట్టుకుపోతాయని, వెంటనే నిలుపుల చేయాలని కోరుతూ గార మండలం శ్రీకూర్మం పంచాయితీ ఎస్.మత్స్యలేశం తదితర 6 గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు సోమవారం వారంతా జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్‌కు వచ్చి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. గత నెల తుఫాన్ వచ్చిందని, ఇప్పటికీ గ్రామంలో నీరు నిల్వ ఉందన్నారు. గ్రామానికి రక్షణగా ఇసుక దిబ్బలున్నాయని, అయితే వాటిని తరలిస్తుండడం వల్ల ఎలాంటి తుఫాన్ వచ్చినా గ్రామాలు పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. 20 ఆటోల్లో సుమారు 200 మంది, పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ సమస్యను పరిశీలించి, అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


గ్రీవెన్స్‌కు వచ్చిన ఎస్.మత్స్యలేశం మహిళలు

సాయుధ దళాల పతాక దినోత్సవానికి విరాళాలివ్వండి

శ్రీకాకుళం కలెక్టరేట్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): సాయుధ దళాల పతాక నిధికి విరాళాలను అందజేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఈ మేరకు జడ్పీ సమావేశ మందిరంలో సంబంధిత పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 6న సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహించు కోనున్నా మన్నారు. భారత సైనిక దళాలు మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాల వల్లనే మనం స్వేచ్ఛగా, ఆనందంగా జీవిస్తున్నామన్నారు. వారి సేవలు వెలకట్టలేని వన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు ఈనెల 6న వివిధ ప్రాంతాలకు వచ్చి విరాళాలు సేకరిస్తా రన్నారు. ప్రజ లు అందించే విరాళాలకు పన్ను రాయితీ కూడా ఉంటుందన్నారు. జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

శ్రీకాకుళం అర్బన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): హక్కుల కోసం ఐక్యంగా అందరూ పోరాడాలని ఏఐటీయూసీ నాయకుడు టి.తిరుపతిరావు, ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.ముత్యాలరావు, రాష్ట్ర కోశాధికారి డి.కిరణ్ అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోని యూనియన్ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీతాలు సకాలంలో చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనాలు అందించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు ఎస్ఎస్ఆర్ శర్మ, అప్పారావు, రామ్మోహన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

ఇచ్ఛాపురం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ విమల హెచ్చరించారు.. సోమవారం ఐసీడీఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను, స్టాక్‌ను పరిశీలించారు. అంగన్‌వాడీల ద్వారా పిల్లలకు రుచికరమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని పీవో రాజేశ్వరికి సూచించారు. అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేశారు.

వైభవంగా ఆదిత్యుడి కల్యాణం

అరసవల్లి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): అరసవల్లి సూర్యనారాయణ స్వామి కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. మార్గశిర శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని అనివెట్టి మండపంలో ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ వేదపండితులు, అర్చకులు కల్యాణం చేపట్టారు.

సాగునీటి సమస్యలు పరిష్కరించండి

ఎచ్చెర్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): నారాయణపురం ప్రాజెక్ట్ కమిటీ పరిధిలోని సాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆ కమిటీ ఉపాధ్యక్షుడు పంచి రెడ్డి కృష్ణారావు కోరారు. ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును మంగళగిరి టీడీపీ కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. నాగావళి పరీవాహక గ్రామాలైన తమ్మినాయుడుపేట, తోటపాలెం, పొన్నాడ, బొంతలకోడూరు పరిధిలో భూములు నదీ ప్రవాహానికి కలిసిపోతున్నాయని, గ్రోయన్స్ నిర్మించాలన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి రిమాండ్

ఇచ్ఛాపురం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకు పంపించడం తప్పదని సీఐ మీసాల చిన్నమనాయుడు అన్నారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన బెల్లుపడ మెరక వీధికి చెందిన తిప్పన రమణకు సోమవారం మెజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి ఎదుట హాజరు పరచగా 5 రోజులు రిమాండ్ విధించారన్నారు. ఈ మేరకు అతడిని నరసన్నపేట జైలుకు తరలించినట్లు తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో ధనుంజయ

కవిటి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి పోటీలకు మాణిక్యపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం ఎం.వైకుంఠరావు తెలిపారు. అండర్-17లో బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో పి.వాసుదేవ్, జీతానాయక్, జయశ్రీదొళాయి, వై.కార్తీక్, పి.వాసుదేవ్, కాళిదాసుసాహు, సమీరా బిసాయి పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్ మహంతి, ఎం.తోటారావులను సోమవారం ఎంఈవో ధనుంజయ మజ్జి, హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సత్తాచాటిన మెట్టవలస విద్యార్థులు

లావేరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మెట్టవలస జడ్పీ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారని హెచ్ఎం వి.సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో వినోద్, ముల్లు జ్యోత్స్న ప్రతిభ కనబరిచారన్నారు. వీరిని హెచ్ఎంతో పాటుపీడీ సీహెచ్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

అసంపూర్తి భవనాల పూర్తికి చర్యలు

కంచిలి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో అర్ధాంతరంగా నిలిచిపోయిన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అడిషనల్ సెక్రటరీ, జిల్లా గురుకులాల సమన్వయాధికారి సునీల్‌రాజ్ కుమార్ అన్నారు. సోమవారం గురుకుల పాఠశాలను సందర్శించారు. అసంపూర్తిగా మిగిలిన భవనాల పూర్తికి రూ.35 లక్షల నాబార్డ్ నిధులు, నాడు-నేడు భవనాలు పూర్తికి రూ.30 లక్షలతో అంచనాలు వేసి నిధులు కేటాయిస్తామన్నారు. పాఠశాలలో కొత్తగా డార్మెటరీ నిర్మాణానికి రూ.4.5 కోట్లతో అంచనాలు వేసి ఎస్టిమేషన్ కాపీలు పంపించాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావును ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న కొత్త వాలీబాల్ కోర్టును పరిశీలించారు. ఐఐటీ, ఎన్ఐటీ ప్రత్యేక శిక్షణకు ఎంపికైన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాలను పరిశీలించారు. టెన్త్, ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న సునీల్‌రాజ్‌కుమార్

జాతీయస్థాయి క్రికెట్‌కు మేనేజర్లు

శ్రీకాకుళం స్పోర్ట్స్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ అండర్-19 క్రికెట్ జట్టుకు కోచ్ కమ్ మేనే జర్లుగా జిల్లా నుంచి ముగ్గురు వ్యాయామ ఉపాధ్యాయులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు హర్యానా రాష్ట్రం హిసార్‌లో జరగనున్న జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు పెద్ద గణగళ్లపేట పీడీ మొయ్య ఆనంద్ కిరణ్, కొట బొమ్మాళి మండలం కొత్తపల్లి పీఈటీ బూరవెల్లి మల్లేశ్వర రావు, లావేరు మండలం బుడుమూరు పీఈటీ ఇమ్రాన్ బేగ్ హాజరు కానున్నారు. ఈ మేరకు కమిషనరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఉత్తర్వులు అందాయి. వారిని డీఈవో ఎ.రవి బాబు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బీవీ రమణ, స్వాతి, తవిటయ్య, అభినందించారు.

26 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

ఆమదాలవలస, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మెకానికల్ బ్రాంచ్‌కు చెందిన 26 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లభించాయని ప్రిన్సిపాల్ బి.జానకిరామ్ తెలిపారు. చైన్నైలోని రాణే (మద్రాసు) లిమిటెడ్ కంపెనీలో ఇండస్ట్రీయల్ శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాలకు ఎంపికైనట్టు తెలిపారు. విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికదంతో వారిని అభినందించారు.

నెల్లిపర్తి సర్పంచ్ చెక్‌పవర్ రద్దు

ఆమదాలవలస, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నెల్లిపర్తి సర్పంచ్ ఎం.రాజేశ్వరి చెక్ పవర్ రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని అదే గ్రామానికి చెందిన శెట్టి నరసింగరావు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇటీ వల జిల్లా, మండల పంచాయతీ అధికారులు విచారణ చేపట్టారు. 2022- 2023 నుంచి 2024- 25 వరకు మంజూరైన గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ. 3,42,696, అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ2,44,019 కలిపి మొత్తం రూ.5,86,715 దుర్వినియోగం చేసినట్టు రుజువైందని పేర్కొన్నారు. దీనిపై దీనిపై రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సదరు సర్పంచ్ చెక్ డ్రాయింగ్ పవర్ తాత్కాలికంగా ఆరు నెలలు నిలుపుదల చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, వీటిని వెంటనే అమలు చేయాలని మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేసినట్టు డీపీవో సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సర్పంచ్ చెక్‌పవర్ ఉత్తర్వులపై ఎటువంటి అభ్యంతరాలున్నా జిల్లా కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవాలని, ఈ విష యమై కలెక్టర్ ఆదేశాలే తుది నిర్ణయమని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

న్యూస్ బాక్స్

విధుల్లో చేరిన డిప్యూటీ ఎంపీడీవో

పొందూరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ ఎంపీడీవో దుంపల అప్పన్న సోమవారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం పీఐయూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అప్పన్న డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా అప్పన్నను ఎంపీడీవో వాసుదేవరావు, ఈవోపీఆర్డీ పి.సింహాచలం, సిబ్బంది అభినందించారు.

డిప్యూటీ ఎంపీడీవోగా జగన్నాథరావు

గార, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ ఎంపీడీవోగా కేవీవీ జగన్నాథరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రేగిడి మండలం గ్రేడ్-1 సెక్రటరీగా పనిచేస్తూ పదన్నోతిపై ఇక్కడికి వచ్చారు. ఎంపీడీవో శ్రీనివాసులు, సిబ్బంది ఆయనను అభినందించారు.

6న మండల సమావేశం

రణస్థలం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 6న నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పిన్నింటి రజినిసాయి అధ్యక్షతన నిర్వహిస్తున్న సమావేశానికి అధికారులు పూర్తి వివరాలతో హాజరుకావాలని కోరారు.

ప్రాంగణం కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు

ఎచ్చెర్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎచ్చెర్లలోని ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారిత కేంద్రంలో మహిళలకు వివిధ కోర్సుల్లో స్వయం ఉపాధి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ బి.రెబెక శ్యామ్యూల్ తెలిపారు. ఏపీఎస్ఎస్‌డీసీ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కోర్సుల్లో చేరేందుకు 18-45 ఏళ్ల లోపు వయసు ఉన్న అభ్యర్థినులు అర్హులన్నారు. అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, హ్యాండ్ ఎంబ్రాయిడరీలో కోర్సు ల్లో చేరేందుకు 8వ తరగతి చదివిన వారు అర్హులన్నారు. డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో 10వ తరగతి చదివిన వారు చేరొచ్చన్నారు. ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోగా పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు 83095 48067 నెంబరులో సంప్రదించాలన్నారు.

డీటీఎఫ్ నాయకుల ప్రకటన అర్థరహితం

పొందూరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తాడివలస ఉన్నత పాఠశాలలో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై హెచ్ఎంపై ఫిర్యాదులపై జరిగిన విచారణపై డీటీఎఫ్ నేతల ప్రకటన అర్థరహితమని సర్పంచ్ తమ్మినేని మనెమ్మ, పీఎంసీ చైర్‌పర్సన్ తమ్మినేని అమ్మాజీ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విచారణపై పత్రికల్లో వచ్చిన కథనాలపై డీటీఎఫ్ ప్రతినిధులు ఇచ్చిన ప్రకటన పూర్తిగా అవాస్తవమన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న విలువైన టేకు చెట్లు భారీ ధరకు అమ్ముకుని నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా చెట్లను సర్పంచ్ భర్త, ఎంపీటీసీ అనుచరులు చెబితే విక్రయించారని అనడం దుర్మార్గమన్నారు. నిధులు వినియోగించేటప్పుడు పీఎంసీ సమావేశం నిర్వహించి తీర్మానం చేయాలని, నిధులను పాఠశాల ఖాతాకు జమ చేయాలని హెచ్ఎంకు తెలియదా అని ప్రశ్నించారు. హెచ్ఎం గతంలో పాఠశాలలో పనిచేసిన ఒక ఉపాధ్యాయుడి దన్నుతోనే నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. పాఠశాలలో జరిగిన నిధుల దుర్వినియోగం, అవకతవకలపై ఆర్డీవో స్థాయి అధికారి లేదా జ్యుడీషియల్ విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు.

కొత్తమ్మతల్లి ఆలయం అభివృద్ధి


మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

● యాగశాల, కార్యాలయం నిర్మాణం: మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కొత్తమ్మతల్లి ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో అధికారులు, గ్రామపెద్దలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మతల్లికి ఆనుకొని ఉన్న మండపం, భోజనశాలతొలగిస్తామని తెలిపారు.అమ్మవారి విగ్రహం చుట్టూ విస్తరణ పెంచి అభివృద్ధిచేస్తామన్నారు.నూతనంగా యాగశాల, పాకశాల, కార్యాలయం, క్షౌరశాల,తదితర నిర్మాణాలు చేపడతామన్నారు.పక్కనే ఉన్న పీఏసీఎస్ కార్యాలయాన్ని అమ్మవారి ఆలయ ఆధీనంలోకి తీసుకుని మండల పరిషత్ సమీపంలో స్థలం కేటాయించడంపై ఆర్డీవో కృష్ణమూర్తికి ఆదేశాలు జారీ చేశారు. ఆలయం పక్కన స్థలాన్ని స్వచ్ఛందంగా ఇచ్చిన సుసరాపు సూరిబాబుకు, సర్గీయ పట్నాయకుని వెంకటేశ్వరరావు కుమారుడు రమణమూర్తిలకుఅభినందించారు. స్థలదాత రమణమూర్తి మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి కావాల్సి తమస్థలాన్ని దేవదాయ ,ధర్మాదాయశాఖకు రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి స్థపతి పరమేశ్వరప్ప మాట్లాడుతూ అమ్మవారిఆలయం ప్రాంగణంలో 15 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. వారం వ్యవధిలో దీనికి సంబందించిన డిజైన్లు మంత్రికి చూపిస్తామని చెప్పారు.కొత్తమ్మతల్లి పాలకమండలి అధ్యక్షుడు కోరాడ గోవిందరావు ఆలయ అభివృద్ధికి రూ. మూడు లక్షలు విరాళంగా అందజేస్తానని తెలిపారు.గ్రామపెద్దలు తంగుడు కృష్ణస్వామి,కల్లి లక్ష్మణరెడ్డి, కల్లి నాగయ్యరెడ్డి, రాష్ట్ర కళింగ కోమటి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, టీడీపీ మండలాధ్యక్షుడు బోయిన రమేష్‌లు అమ్మవారి ఆలయ అభివృద్ధికి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహదికారి వాకచర్ల రాధాకృష్ణ, తహసీల్దార్ అప్పలరాజు, ఇన్‌చార్జీ ఎంపీడీవో నారాయణరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరావు,ఏఎంసీ ఉపాధ్యక్షురాలు బాడాన వెంకటరమణమ్మ, సానుమంతు ఆనందరావు, నంబాళ శ్రీనివాస్, కర్రి అప్పారావు, తర్ర రామకృష్ణ పాల్గొన్నారు. కాగా కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు కలిశారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి


జలుమూరు: ధాన్యాన్ని పరిశీలించి రైతులకు సూచనలిస్తున్న సాయిప్రత్యూష

● శ్రీకాకుళం ఆర్డీవో సాయిప్రత్యూష

జలుమూరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిద్ధం చేసిన ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేసి మిల్లులకు తరలించాలని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష పేర్కొన్నారు. సోమవారం జలుమూరు వద్ద సిద్ధం చేసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యాన్ని మిల్లులకు పంపించే సమయంలో ట్రక్కు షీటు జనరేటుచేసి పంపించాలని అధికారులకు ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలు భారినుంచి ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్లు వాడుకోవాలని రైతులకు సూచించారు. శ్రీకాకుళం డివిజన్‌లో ఇప్పటివరకు మూడు వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని మిల్లులకు పంపించినపుడు మిల్లర్లు ఐదారు కేజీలు ధాన్యం అదనంగా అడుగుతున్నారని రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకురాగాఅటువంటి మిల్లర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట తహసీల్దారు జన్ని రామారావు ఉన్నారు.

గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు

పాతపట్నం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తహసీల్దార్ ఎన్.ప్రసాదరావు ఏవో కె.సింహాచలం తెలిపారు. దిత్వా ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతాంగం అధైర్యపడొద్దని చెప్పారు. సోమవారం మండలంలోని రొంపివలస, నల్లకొత్తూరు, ఆర్ఎల్‌పురం, నల్లబొంతు, ఎఎస్‌కవిటి తదితర గ్రామాలను సందర్శించారు. బైదలాపరంలోని కిషన్ మోడరన్ రైస్‌మిల్లును సందర్శించి కొనుగోలు వచ్చిన ధాన్యం నాణ్యతను పరిశీలించారు.

మరో అయ్యప్ప భక్తుడి మృతి


రాజు(ఫైల్)

● వీరరామచంద్రపురంలో శోకసంద్రం

పలాస రూరల్, డిసెంబరు1(ఆంధ్రజ్యోతి): శబరిమల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా గాయపడిన వారిలో మరో భక్తుడు మృతిచెందాడు. దీంతో వీరరామచంద్రపురం విషాధచాయలు అలముకున్నాయి. వీరరామచంద్రపురం గ్రామస్థుల కథనం మేరకు.. మండలంలోని వీరరామచంద్రపురం,పెదంచల గ్రామాలకు చెందిన అయ్యప్పస్వామి భక్తులు శబరిమల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా రామేశ్వరం వద్ద గతనెల 27న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, ఆరుగురు గాయపడిన విషయం విదితమే. గాయపడిన వారిని రామనాథ్‌పూర్ ఆసుపత్రిలో ముగ్గురిని,మదురై ఆసుపత్రిలో ఒకరిని అక్కడి ప్రభుత్వం చికిత్స అందజేసింది. కాగా సోమవారం మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో మదురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులలో గుంట రాజు మృతిచెందినట్లు గ్రామస్థులకు సమాచారం అందింది. దీంతో వీరరామచంద్రాపురంలో శోకసంద్రంనెలకొంది. ఈప్రమాదంలో వీరరామచంద్రపురానికి చెందిన పైడి సాయి ప్రమాదం జరిగిన రోజే మరణించగా, గాయపడిన గుంట రాజు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. రాజు గొప్పిలి సచివాలయంలో ఇంజనీరింగ్‌అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మిత్రులతోకలిసి అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లారు.రాజుకు తండ్రి గుంట రామదాస్, తల్లి సావిత్రి, అన్న వినోద్ ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ..

నరసన్నపేట, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి):మండలంలోని ఉర్లాం రైల్వేస్టేషన్‌కు సమీపంలో పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. రైల్వే ఎస్ఐ మధుసూదనరావు కథనం మేరకు.. ఉర్లాం రైల్వేస్టేషన్ సమీపంలో విశాఖపట్నం నుంచి పారాదీప్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ప్రమాదం 45 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి మృతిచెందాడు. మృతుని కుడి చేతిపై హిందీభాషలోపచ్చబొట్టు రాసిఉంది. ఎరుపురంగు టిషర్టు, నీలం రంగు గళ్ల లుంగీ ధరించాడు. మృతదేహాన్ని శ్రీకాకుళంసర్వజన ఆసుపత్రికి తరలించారు.

లోలుగు వద్ద తప్పిన ప్రమాదం

●ట్రావెల్ బస్సు-వ్యాన్ ఢీకొని డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

పొందూరు, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి):లోలుగు వద్ద ఆదివారం అర్ధరాత్రి పెనుప్రమాదం తప్పింది. పోలీసులు,స్థానికుల కథనం మేరకు.. పొందూరు నుంచి చిలకపాలెం వైపు వెళ్తున్న ట్రావెల్ బస్సు చిలకపాలెం నుంచి పొందూరు వైపు వెళ్తున్న వ్యాన్‌ను ఢీకొంది. దీంతో ఇరు వాహనాల ముందుభాగాలు నుజ్జునుజ్జయ్యాయి.ఆ సమయంలో బస్సులో 38మంది ప్రయాణికులు ఉన్నారు.వారంతా సురక్షితంగా బయటపడ్డారు. వ్యాన్‌డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సత్యనారాయణ ఘటన స్థలానికి వెళ్లి గ్రామస్థులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వ్యాన్‌డ్రైవర్‌ను 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో గృహోపకరణాల దగ్ధం

ఇచ్ఛాపురం, డిసెంబరు1(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని ముత్యాలమ్మపేటలో విద్యుదాఘాతంతో ఓ ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధమయ్యాయి.గ్రామంలో డి.లక్ష్మనాయుడు అద్దెకుఉంటున్నారు. సోమవారం ఆకస్మాత్తుగా ఫ్రిజ్ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో మంటలు ఆర్పే ప్రయత్నంచేసినా ఇతర వస్తువులకు మంటలు వ్యాపించి ఒక్కొక్కటిగా కాలిపోయాయి. బాధితుడు కుమార్తె జ్ఞానేశ్వరి కూచిపూడి, తైక్వాండో క్రీడల గెలుచుకున్న గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ పూర్తిగా కాలి పోయాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని వారు తెలిపారు

వరి కుప్పనకు నిప్పుపెట్టారని ఫిర్యాదు

మెళియాపుట్టి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని జాడుపల్లిలో కలమట సూర్యనారాయణకు చెందిన వరి చేను కుప్పకు సోమవారం రాత్రి నిప్పుపెట్టినట్లు బాధిత రైతు ఫిర్యాదుచేశాడు. ఎస్ఐ రమేష్ బాబు, బాధితుడి కథనం మేరకు.. గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 5-2లో సుమారు 50 సెంట్లు భూమికి సంబందించిన వరికోతలు చేసి సూర్యనారాయణ కుప్పలు వేశారు. అయితే కొన్నాళ్లుగా ఈ భూమి కోసం వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో వరికుప్పకు నిప్పుపెట్టారని పోలీసులకు సూర్యనారాయణ ఫిర్యాదుచేశాడు. కాగా నిప్పంటిన వెంటనే స్థానికులు టెక్కలిలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో శకటం వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చింది.

పలాసను జిల్లాగా ప్రకటించాలి


దువ్వాడ శ్రీధర్

పలాస, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): పలాసను జిల్లాగా ప్రకటించాలని, ఈ విషయంపై ప్రజలతో కలిసి ఉద్యమం చేయనున్నట్లు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్ తెలిపారు. సోమవారం పలాసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలాస ను జిల్లాగా చేస్తు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నారని రెండేళ్లగా ఊహాగానాలు వచ్చాయని తెలిపారు. కొత్తగా జిల్లాల నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు అందులో పలాస లేకపోవడం విచారకరమన్నారు. ఇచ్ఛాపురం నుంచి పాతపట్నం, టెక్కలి వరకూ కొత్త జిల్లాగా ఏర్పడితే ఈప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిఉండేదన్నారు. మేధావులతో రాజకీయాల కతీతంగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

గిరిజన ఉత్పత్తులు కొనుగోలు చేయాలి

పాతపట్నం రూరల్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): గిరిజనులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని జీసీసీ డైరెక్టర్ నిమ్మల నిబ్రమ్ కోరారు. సోమవారం పాతపట్నంలోని గిరిజన ప్రాథమిక సహకారం సంఘం భవనంలో రికార్డులను పరిశీలించారు. లాబరలోని గిరిజన సహకార భవనాన్ని సందర్శించి కొనుగోలు చేసిన పంటలను పరిశీలించారు. ఆయన వెంట జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.షణ్ముఖరావు, కిరణ్‌కమార్ ఉన్నారు.

●మెళియాపుట్టి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి):గిరిజనులకు మరింత సేవలు అందించాలని జీసీసీ డైరెక్టర్ నిమ్మలనిబ్రమ్ కోరారు. మెళియాపుట్టిలోని జీసీసీ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడారు. ఆయన వెంట జీసీసీ మేనేజర్ నర్సింహులు, కిరణ్, షన్ముఖరావు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గీతా జయంతి

టెక్కలి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక గీతా మందిరంలో సోమవారం గీతాజయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూపరిషత్ సౌజన్యంతో 1,500మంది మహిళా భక్తులు గీతా పారాయణాన్ని వినిపించారు. కార్యక్రమానికి పట్టణ కళింగ కోమట్ల సంఘం అధ్యక్షులు లాడి శ్రీనివాసరావు, గీతామందిర అధ్యక్షులు మాధవి, వెంకటరమణ, విశ్వహిందూపరిషత్ జిల్లా కార్యదర్శి గేదెల చంద్రశేఖరరెడ్డి, బొడ్డ అయ్యబాబు, వీవీ నాగేశ్వరరావు, తంగుడు విష్ణు, జామి రమణయ్య పాల్గొన్నారు.


గీతాపారాయణం చేస్తున్న భక్తులు

కార్గో ఎయిర్‌పోర్టుపై అపోహవద్దు: ఆర్డీవో


మాట్లాడుతున్న వెంకటేష్, వెంకటేశ్వరరావు

మందస, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి):కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై అపోహలు వద్దని పలాస ఆర్డీవో జి.వెంకటేష్, ఎయిర్‌పోర్టు లీగల్ అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం మందస తహసీల్దార్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంఎయిర్‌పోర్టు నిర్మించేందుకు నిర్ణయం తీసుకుందని, దీంతో చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి,ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు.ఎయిర్‌పోర్టు ప్రభావిత గ్రామాల్లో పర్యటించి గ్రామసభలు నిర్వహిస్తామని, దీనివల్ల కలిగే లాభనష్టాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రజాభిప్రాయ సేకవరణ జరుగుతుందన్నారు. మెట్టూరు,చీపురుపల్లి, బిడిమి గ్రామాల్లో 95శాతం, మిగతా గ్రామాల్లో 5శాతం ఎయిర్‌పోర్టు నిర్మించనున్నట్లు తెలిపారు. మిగతా ప్రభావిత గ్రామాల్లో గృహాలకు ఎటువంటి నష్టం వాటిల్లదన్నారు. వ్యవసాయభూమి 1000 ఎకరాలు, ప్రభుత్వ భూమి 200 ఎకరాలకుపైగా భూసేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మందస తహశీల్దార్ మిస్క శ్రీకాంత్, సర్వేయరు బాబూరావు, ఆర్ఐ ఇందిర పాల్గొన్నారు.

నడసందరలో నీలమణిదుర్గ ఉత్సవాలు


ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు

మెళియాపుట్టి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): నడసందరలో సోమవారం నీలమణి దుర్గ గ్రామదేవత ఉత్సవాలు నిర్వహించారు. రెండు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ముర్రాటలు సమర్పించి గ్రామదేవతకు చల్లదనంచేశారు.

లేబర్ కోడ్‌లు రద్దుచేయాలి

టెక్కలి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘ నాయకులు సోమవారం టెక్కలిలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మోహనరావు, రామచంద్రుడు, తులసి, లక్ష్మి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ఎచ్చెర్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): చిలకపాలెం జాతీయరహదారి ఫ్లైఓవర్‌పై ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని పొందూరు మండలం రాపాకకి చెందిన దుబ్బాక అప్పారావు తీవ్రంగా గాయపడ్డాడు. లావేరు మండలం బెజ్జిపురంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి బైక్‌పై వస్తున్న సమయంలో రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన అప్పారావు శ్రీకాకుళంలో చికిత్స పొందుతున్నాడు. ఎస్ఐ జి.లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు కేజీల గంజాయితో ఒకరి అరెస్ట్

ఇచ్ఛాపురం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి ఉత్తరప్రదేశ్‌కు తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు సీఐ మీసాల చిన్నమనాయుడు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆ వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ నగర్ జిల్లా అనుపూర్ పోస్ట్‌బంద గ్రామానికి చెందిన బదన్ సింగ్ తూముల కుంట చెక్‌పోస్ట్ వద్ద ఉన్న స్టీల్ కంపెనీలో పనిచేస్తున్నపుడు అక్కడ గంజాయి వ్యాపారం చేసే అనూప్‌తో పరిచయం ఏర్పడింది. ఆర్థిక పరిస్థితులు బాగులేవని బదర్‌సింగ్ అనూప్‌తో చెప్పాడు. ఒడిశాకి చెందిన అబెడ్ సభర్ అనేవ్యక్తి ఇచ్ఛాపురంలో గంజాయి ఇస్తాడని.. దానిని పట్టుకుని వస్తే రూ.10 వేలిస్తానని చెప్పాడు. దీనికి అంగీకరించిన బదన్‌సింగ్ ఇచ్ఛాపురం చేరుకున్నాడు. అబెడ్ సబర్ 2కేజీల 770గ్రాముల గంజాయిని ఇచ్చాడు. రైల్వే స్టేషన్‌కు నడుచుకుంటూ వెళ్తుండగా ఎంతోటూరు జంక్షన్ రైల్వే ఎల్‌సీ గేటు వద్ద రూరల్ ఎస్ఐ జనార్దనరావు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన బదన్‌సింగ్‌ను విచారించగా అతని వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. గంజాయిని సీజ్ చేయడంతో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందుతుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ జనార్దనరావు పాల్గొన్నారు.

సేవాతత్వం అలవరచుకోవాలి

వజ్రపుకొత్తూరు, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ సేవ పథకం ద్వారా విద్యార్థులు సేవాతత్వం అలవరచుకోవాలని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, ప్రిన్సిపాల్ రమేష్ పట్నాయక్ తెలిపారు. సోమవారం పూండి గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గోవిందపురం కాలనీలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో, అధ్యాపకులు కేశవరావు, ఝాన్సీ, రాంబాబు, భాగ్యలక్ష్మి, అలేఖ్య, వాణి, రమణ, పున్నయ్య పాల్గొన్నారు.

75 కేంద్రాల్లో ప్రీస్కూల్ ఏర్పాటు: పీవో

హరిపురం, డిసెంబరు1 (ఆంధ్రజ్యోతి):అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించి ప్రీస్కూల్ తరగతుల నిర్వహణకు మందస ఐసీడీఎస్ ప్రాజెక్టును పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసినట్లు పీవో పెద్దింటి అరుణ తెలిపారు. ఈ మేరకు ఇప్పటికే 75 కేంద్రాలను తనిఖీ చేసి ప్రీస్కూల్ నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సోమవారం మందస మండలంలోని పిడిమందస అంగన్‌వాడీకేంద్రాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా మాట్లాడుత ప్రాజెక్టు పరిధిలోని 176 కేంద్రాల్లో భవనాలు లేని 48 కేంద్రాలకు ప్రీస్కూల్‌తో ప్రభుత్వానికి అద్దె భారం తగ్గుతుందని చెప్పారు.మందస-1, సిరిపురం కేంద్రాలకు కార్యకర్తల పోస్టులు ఖాళీగాఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి


భోజనాన్ని పరిశీలిస్తున్న సునీల్ రాజ్‌కుమార్

హరిపురం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐ సొసైటీ అడిషనల్ సెక్రటరీ సునీల్ రాజ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం మందస మండలంలోని రాధాకృష్ణాపురంలోగల ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఐఐటీ, నీట్‌కు శిక్షణ ఇస్తున్న అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. పదోతరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఆయనతోపాటు డీసీవో యశోదలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

నేటి నుంచి గ్రిగ్స్ పోటీలు

నందిగాం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని లఖిదాసుపురం ఉన్నత పాఠశాలలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు టెక్కలి నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు చిలుకు కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన మండలస్థాయి గ్రిగ్స్ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. బాల బాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు ర్వహించనున్నట్లు తెలిపారు.

స్కూల్ గేమ్స్ పోటీలకు మడపాం విద్యార్థిని ఎంపిక

నరసన్నపేట, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మడపాం ఉన్నత పాఠశాలకు చెందిన జి. లోకేశ్వరి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే 14 సంవత్సరాల లోపు బాలికల కబడ్డీలో ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం యు. భారతి సోమవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచిన లోకేశ్వరి ఇటీవల రాష్ట్రస్థాయిలో పాల్గొన్నట్లు చెప్పారు. ఈమేరకు లోకేశ్వరిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అబినందించారు.

సత్యవరం విద్యార్థుల ప్రతిభ

నరసన్నపేట మండలంలోని సత్యవరం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గత నెల 29, 30 తేదీల్లో కర్నూల్ జిల్లా ఆదోనిలో జరిగిన గట్కా పోటీల్లో ప్రతిభ కనపరిచినట్లు హెచ్ఎం వకులా రత్నమాల తెలిపారు. పాఠశాలకు చెందిన పి. రాఘవేంద్ర, బి.మణికంఠ, జానకీరామ్, ఎల్. చైతన్య, యు.శరత్‌కుమార్ దర్శిని, శాస్త్రీ, జ్యోతి, నందని అండర్ -17 విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించారని పేర్కొన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి

హిరమండలం, డిసెంబరు1 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వ్యవసాయసిబ్బంది, ధాన్యం కొనుగోలు బృందాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండాలనిఅధికారులకు జెడ్పీటీసీ పి.బుచ్చిబాబు కోరారు.ఈమేరకు నిబంధనల ప్రకారం బస్తాకు 80కేజీలు ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నా మిల్లర్లు రైతుల వద్ద నుంచి 84 నుంచి 86 కేజీలడిమాండ్ చేస్తున్నారని గులుమూరు రైతులు బుచ్చిబాబుకు తెలియజేశారు.దీంతో సోమవారం గులుమూరు రైతు సేవా కేంద్రంలో సిబ్బందితో మాట్లాడారు.

స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

టెక్కలి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): శ్యామసుందరాపురం కాలనీలో రెవెన్యూ యంత్రాంగం తమకు ఇచ్చిన స్థలాన్ని రెవెన్యూశాఖ ఉద్యోగులుకొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారని సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తికి సీహెచ్ విజయ్‌కుమార్ ఫిర్యాదు చేశారు. గతంలో తమకు అక్కడున్న పొలాన్ని రెవెన్యూ యంత్రాంగం తీసుకొని ఫ్లాట్ కేటాయించిందని తెలిపారు. ఆ స్థలాన్ని రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి ఆక్రమిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరారు.

తాళ్లవలసలో డయేరియా కేసులపై సీఎం చంద్రబాబు ఆరా

(5వ పేజీ తరువాయి)

ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారన్నారు. డయేరియా ప్రబలడానికి కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ డీఎంహెచ్‌వో, ఎపిడెమియాలజిస్ట్ గ్రామంలో ఉండి పరిశీలిస్తున్నారని తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. తాళ్లవసల గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సీఎం ఆదేశించారు. నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా..? లేక ఇతర కారణాలా..? అనేది విశ్లేషించాలని సూచించారు. గ్రామస్థులందరికీ సురక్షితమైన నీరు అందించేలాచర్యలు తీసుకోవడంతోపాటు సమీపగ్రామాలపైనా దృష్టి సారించా లని సీఎం స్పష్టం చేశారు. ● కాగా తాళ్లవలసలో డయేరియాపై మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఆరాతీశారు. వైద్యబృందాలు గ్రామానికి వెళ్లాలని సూచించారు.

అభివృద్ధి కావాలంటే ఒకే ప్రభుత్వం కొనసాగాలి

(5వ పేజీ తరువాయి)

మంజూరు చేస్తామన్నారు. మూలపేట పోర్టు నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు సముద్రతీరం వెంబడి ఎనిమిది లైన్ల కోస్టల్ కారిడర్ నిర్మిస్తామని తెలిపారు. ఈ రహదారి నిర్మాణంతో ఎన్నో పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చి ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. తుఫాన్ పరిహారం కింద మత్స్యకార గ్రామాల్లోని ప్రజలందరికీ రేషన్‌కార్డుకు 50కేజీల బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. టెక్కలి నియోజకవర్గంలో రూ.600కోట్లతో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని సమస్యలపై కనీస పరిజ్ఞానం లేని ప్రతిపక్ష పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా హార్టికల్చర్, రొయ్యల సాగు వైపు దృష్టి పెట్టాలని సూచించారు. రొయ్యల సాగుకు విద్యుత్‌ను యూనిట్ 1.50పైసలకే అందిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి, విక్రయించిన నాలుగు గంటల్లోపే రైతుల అకౌంట్‌లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాడాన రమణమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కూచెట్టి కాంతారావు, నాయకులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, మార్కెట్ డైరెక్టర్లు సూరాడ ధనరాజ్, కర్రి రామిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్లపై తిష్ఠవేసి చోదకులపై దాడి


నరసన్నపేట పట్టణంలోని మారుతీనగర్ జంక్షన్‌లో మెయిన్‌రోడ్డుపై తిష్ఠవేసిన కుక్కల గుంపు

●కుక్కల గుంపు స్వైరవిహారం ●పట్టపగలే భయాందోళనకు గురవుతున్న వైనం ●ఇదీ నరసన్నపేట పరిస్థితి

నరసన్నపేట, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): నరసన్నపేట పట్టణంలో కుక్కలు వాహనచోదకులు, ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. దండివీధి, జగన్నాథపురం, మారుతీనగర్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై గుంపులుగా స్వైరవిహారంచేశాయి. దీంతో పట్టపగలు ప్రజలు భయాందోళనచెంది ఒంటరిగా ఇళ్లనుంచి బయటకు రావడానికి సాహసించలేకపోతున్నారు.ఈఒక్కఏడాదే స్థానిక సీహెచ్‌సీ పరిధిలో 150 వరకూ కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. సోమవారం మారుతీనగర్ జంక్షన్‌లో పెద్దసంఖ్యలో కుక్కల గుంపు తిష్ఠవేసి ఆ మార్గంలో వెళ్లేవారిపై దాడిచేశాయి. ఇక్కడ రోడ్డుపై వెళ్లే వాహనాలను వెంబడించడంతో చోదకులు, ప్రయాణికులుఇబ్బందిపడ్డారు. ఆటోడ్రైవర్లు కుక్కలను తరిమివేసేందుకు ప్రయత్నించగా వారిని ప్రతిఘటించాయి. రోడ్డు మధ్యలో తిష్ఠవేసి వెళ్లేవారిపై దాడిచేయడానికి యత్నించాయి. పంచాయతీ అధికారులు కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.